


అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 289 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 30-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## ప్రధాని భోగాపురం పర్యటనకు భారీ బందోబస్తు

విజయనగరం, జూలై 29 (వన్‌నేషన్): భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 1న ఇక్కడకు రానున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. ప్రధాని మోదీ పర్యటన దృష్ట్యా భద్రతను 4 సెక్టార్లుగా విభజించారు. సుమారు 60ఎకరాల సభా వేదికతోపాటు విమానాశ్రయం నుంచి వేదిక వరకు ఉన్న మార్గాన్ని ప్రధాని భద్రతా సిబ్బంది బుధవారం ఆధీనంలోకి తీసుకున్నారు. ఎస్పీజీ, సెక్యూరిటీ అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

### సెక్టార్-1(జిల్లా, రాష్ట్ర పోలీసులు):

ఎస్పీ దామోదర్ సారథ్యంలో విజయనగరం జిల్లా పోలీసు బలగాలతోపాటు ఐదు జిల్లాల నుంచి వచ్చిన 7వేల మంది పోలీసులను విమానాశ్రయం మొత్తం మోహరించారు. డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా నేతృత్వంలో పెద్దసంఖ్యలో పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు. సెక్టార్-2 (ప్రత్యేక భద్రతా దళాలు): స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్(ఎస్పీజీ) ప్రధాని ప్రత్యక్ష భద్రతకు బాధ్యత వహిస్తుంది. రాష్ట్రానికి చెందిన ఆక్టోపస్, గ్రేహౌండ్స్ కమెండో దళాలను కీలక ప్రాంతాల్లో మోహరించారు. బీసీఏఎస్ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు.



### సెక్టార్-3(ఇంటెలిజెన్స్. ఇతర ఏజెన్సీలు):

వేదిక చుట్టుపక్కల, హోటళ్లు, లాడ్జీల్లో నిఘా పెట్టేందుకు ఐబీ, స్టేట్ ఇంటెలిజెన్స్ సిబ్బందిని వినియోగిస్తున్నారు. వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, ఇతర ప్రత్యేక మార్గాలను డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ పరిశీలిస్తాయి. కంట్రోల్ రూం నుంచి సీసీ టీవీల ద్వారా నిర్విరామంగా నిఘా ఉంచుతారు.

### సెక్టార్-4(సహాయక విభాగాలు):

సుమారు 10వేల వాహనాలకు పార్కింగ్ సౌకర్యంతోపాటు పొరుగు జిల్లాల నుంచి వచ్చే వాహనాలను ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక మార్గంలోకి మళ్లిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సిబ్బంది వాహనాలను సిద్ధం చేశారు. అంబులెన్స్‌లు, డాక్టర్లతో వైద్య బృందాలు అందుబాటులో ఉంటాయి.

### మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను

## సందర్శించిన సైబరాబాద్ సీపీ



సైబరాబాద్, జూలై 29 (వన్‌నేషన్): సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించి అక్కడి మౌలిక సదుపాయాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, ట్రాఫిక్ నిర్వహణ విధానం, పోలీసు సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సీపీ, ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పోలీసింగ్ అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్ నిర్వహణ చేపట్టి, వాహనదారులు , పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్టేషన్‌లలో మౌలిక వసతులను సక్రమంగా నిర్వహిస్తూ, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో వేగం, సిబ్బంది సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (TTI)ను కూడా సందర్శించిన సీపీ, ట్రాఫిక్ సిబ్బందికి అందిస్తున్న శిక్షణ విధానాన్ని సమీక్షించారు. విధి నిర్వహణలో వృత్తి నైపుణ్యం, మర్యాదపూర్వక ప్రవర్తన, ప్రజా సేవా దృక్పథానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా వాహనదారులు, ప్రజలతో మర్యాదగా, సంయమనంతో వ్యవహరించాలని, చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తూనే ప్రజల గౌరవాన్ని కాపాడే విధంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రతి చర్యలో వృత్తిపరమైన నడవడి, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్, ట్రాఫిక్--I డీసీపీ రవికుమార్, శేరిలింగంపల్లి ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ



హైదరాబాద్, జులై 29 (వన్‌నేషన్): బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం (దేవులపల్లి రామానుజరావు కళామందిరం) వేదికగా భావోద్వేగభరితంగా సాగిన కార్యక్రమం. 48 మంది ఉద్యోగులకు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరికి గ్రేడ్ 2, ఒకరికి గ్రేడ్ 1 ఈవోలుగా పదోన్నతి. 15 మంది అర్హులైన అర్చకులకు /వారి కుటుంబ సభ్యులకు పదవీ విరమణ, డెత్ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు చేస్తూ ఉత్తర్వుల అందజేత. మంత్రి కొండా సురేఖ గారి సారథ్యంలో ఇప్పటికే గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3 ఈవోలుగా 168 మందికి ఉత్తర్వులు అందజేసిన దేవాదాయశాఖ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనమన్న మంత్రి సురేఖ. ఉద్యోగుల హక్కులను కాపాడటంలో, వారికి దక్కాల్సిన ప్రయోజనాలను అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్న మంత్రి సురేఖ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా కార్యాచరణను అమలుచేస్తున్నామని స్పష్టీకరణ. దేవాదాయశాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఇక నుంచి స్వాతంత్ర్యదినోత్సవం లేదా గణతంత్ర దినోత్సవాల సందర్భంగా అవార్డులు, రివార్డులు అందించేలా కార్యాచరణను రూపొందించాలని దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావును ఆదేశించిన మంత్రి. మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు లపై ఉద్యోగుల ప్రశంసల జల్లు. దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి

### ఘనంగా శ్రీ సత్య సాయి సేవ బండ్లగూడ సమితి

## మొదటి వార్షికోత్సవ వేడుకలు, గురు పౌర్ణమి వేడుకలు



నాగోల్/వన్ నేషన్ : నాగోల్ బండ్లగూడ ఆనంద నగర్ లోని ఇంద్రప్రస్థ కాలనీలోని శ్రీ సత్య సాయి సేవ బండ్లగూడ సమితి మొదటి వార్షికోత్సవ వేడుక, గురు పౌర్ణమి వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నుండి నగర సంకీర్తన, జెండా ఆవిష్కరణ, నారాయణ సేవ, అన్న ప్రసాద వితరణ, పల్లకి సేవ, వేదం, భజన, మంగళ హారతులు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ సమితి మొదటి సంవత్సర వార్షిక నివేదికను సమర్పించారు. గత ఏడాది కాలంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, బాలవికాస కార్యక్రమాల వివరాలను సభికులకు తెలియజేశారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు నారాయణ, సేవాదళ్ కోఆర్డినేటర్ నరసింహా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. విచ్చేసిన ముఖ్య అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఘనంగా సత్కారం చేశారు. ఈ వార్షికోత్సవ వేడుకలను, గురు పౌర్ణమి వేడుకలను దిగ్విజయంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఆ బాబా ఆశీర్వాదాలు ఎల్లప్పుడు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో
కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై
అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల
వ్యాప్తంగా జిల్లాలు, మండలాల
వారీగా పనిచేసే విలేకరులు
కావలెను.

9948222240

# ఫోర్త్ సిటీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి

## జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ జర్నలిస్టుల సంఘం వినతి



**రంగారెడ్డి జిల్లా జులై 29 (వన్‌నేషన్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ఫోర్త్ సిటీ ప్రాజెక్టులో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టులకు నివాస గృహాలు, నివాస స్థలాల కేటాయింపులో ప్రాధాన్యం కల్పించాలని, ముఖ్యంగా తెలంగాణ జర్నలిస్ట్స్ సోసైటీ (టీజేఎస్) సభ్యులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రంగా రెడ్డి జిల్లా కమిటీ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కోరింది. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమాజానికి సమాచారాన్ని చేరవేయడంలో, ప్రజల్లో చైతన్యం కల్పించడంలో, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయడంలో జర్నలిస్టులు విశేష సేవలందిస్తున్నందున ఫోర్త్ సిటీ ప్రాజెక్టులో వారికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యులకు గృహాలు, నివాస స్థలాల కేటాయింపులో తొలి ప్రాధాన్యం కల్పిస్తూ ప్రత్యేకంగా పరిగణించాలని కలెక్టర్‌ను కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ ఇక్రాముల్లా హుస్సైనీ మాట్లాడుతూ, ఫోర్త్ సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కేటాయించడంతో పాటు తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ సభ్యులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కె. యువరాజ్, వసీ ఉర్ రహ్మాన్, కర్నాటి రవి, మొహమ్మద్ ఫారూఖ్ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్వర్గీయ పరిమి వెంకయ్యకు ఘనంగా నివాళులు అర్పించిన కట్టెల మల్లేశం, ఎర్ర యాకయ్య



**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 29 (వన్‌నేషన్):** కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెంబర్ మూడులో నివాసముంటున్న పీ వి. రమణ తండ్రి స్వర్గీయ పరిమి వెంకయ్య దశదినకర్మ కార్యక్రమం బుధవారం రోజు కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సమక్షంలో నిర్వహించబడింది. స్వర్గీయ పరిమి వెంకయ్య చిత్రపటానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహేందర్, కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించి, కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కూకట్పల్లి జనరల్ సెక్రటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున, ఈసీ మెంబర్ సుజాత, అనిల్ కిషోర్, శివ, రామకృష్ణ, బి. శ్రీధర్, జి. శ్రీధర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ వర్డ్ అండ్ డీడ్ హై స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక



**ఎల్బీనగర్ ప్రతినిధి, జులై 29 (వన్ నేషన్):** వర్డ్ అండ్ డీడ్ హై స్కూల్ ఆడిటోరియంలో విద్యార్థి నాయకత్వానికి ప్రతీకగా ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల సీఈఓ ఎబెనేజర్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన విద్యార్థి నాయకత్వ బృందాన్ని అభినందించారు. పాఠశాలలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల ద్వారా హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎంపిక కాగా, మిగిలిన ప్రిఫెక్ట్ బాడీని పాఠశాల కమిటీ ఎంపిక చేసింది. అనంతరం నూతన నాయకత్వ బృందానికి బాధ్యతల గుర్తుగా బ్యాడ్జ్‌లు, సాషూలు అందజేసి విధేయత, క్రమశిక్షణ, సేవాభావంతో బాధ్యతలు నిర్వహిస్తామని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లు నిర్వహించిన గౌరవ వందనం మరియు కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్య అతిథి ఎబెనేజర్ మాట్లాడుతూ..నాయకత్వం అనేది కేవలం పదం కాదని, బాధ్యతతో కూడిన సేవా అవకాశమని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.డి.ఎ. ప్రియదర్శిని మాట్లాడుతూ ఈ వేడుక విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. పాస్టర్ శాంత కుమార్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ నైతిక విలువలతో నాయకత్వాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పీఈటీ, ఎన్‌సీసీ సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని నూతన నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు జట్టుగా పనిచేయడం, నిర్ణయాలు తీసుకోవడం వంటి విలువలను అలవర్చుకుంటారు. ఉత్సాహభరిత వాతావరణంలో ఈ వేడుక విజయవంతంగా ముగిసింది.

# ఉమర్ ఆలీషా జీవనది ఫౌండేషన్ నిర్వహించిన కార్గిల్ దివాస్ కి జై

**ఎల్బీనగర్ ప్రతినిధి, జులై 29 (వన్ నేషన్):** ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవనది ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమం కార్గిల్ దివాస్ సంధర్భంగా జవాన్ కి జై. కర్యక్రమం రాజమహేంద్రవరం సరస్వతి ఘాట్లో జరిగింది. ముందుగా పవిత్ర గోదావరి మాతకు హారతి ఇచ్చి కార్యక్రమం మొదలు పెట్టిన జీవనది ఫౌండేషన్ మహిళసభ్యులు. కార్గిల్ పోరులో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఈ సందర్భంగా జీవనది ఫౌండేషన్ సంస్థ వారు నివాళులర్పించారు కార్గిల్ వీరులు త్యాగాల వల్లే మనం నేడు స్వేచ్ఛగా శాసిస్తున్నామని ముఖ్య అతిథి ఎస్.కె.వి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పసుపులేటి శ్రీరామ్ మూర్తి అన్నారు. చరిత్రను చదవటం గొప్ప కాదని చరిత్రను సృష్టించిన వీరులను గౌరవించడం గొప్ప అని జీవనది ఫౌండేషన్ ని సంస్థని అభినందించారు మరొక ముఖ్య అతిథి ఆధ్యాత్మికవేత్త తోట సుబ్బారావు మాట్లాడుతూ భూమాతను కాపాడే సైనికుడు సజీవ దేవుడని అన్నారు 1999 కార్గిల్ వార్ లో పాల్గొన్న 12 మంది కార్గిల్ వీరులకు 12 పవిత్ర పుష్కర నదుల పురస్కారాలను అందచేసి సన్మానించిన జీవనది ఫౌండేషన్ సంస్థ టీం సభ్యులు. ఈ కార్యక్రమంలో మెడిది వేంకటేశ్వ ర్రావు, జనసేన రీజనల్ కోఆర్డినేటర్ కదలి ఈశ్వర్, వ్యవస్థాపక అధ్యక్షురాలు ఇంటి లక్ష్మీ దుర్గ ముఖ్య సలహాదారు డాక్టర్ పి.వి.బి సంజీవరావు ,జిల్లా గౌరవాధ్యక్షులు పిల్లి నిర్మల , కృష్ణంరాజు, సత్యనారాయణ, లావేటి అనురాధ, సోమశేఖర్, ప్రదీప్ , పద్మజ , భవాని, జయ భారతిగారు, ఆశగారు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేనె తీగల పెంపకం



**హైదరాబాద్, జులై 29 (వన్‌నేషన్):** మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేనె తీగల పెంపకం ద్వారా స్వచ్ఛమైన తేనే అందించ స్థానిక శాసన సభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తమ నివాసంలో లాంఛనంగా ఆవిష్కరించారు స్వచ్ఛమైన తేనేతో జీవన ఔషదం, ఆరోగ్య ప్రయోజనాలు మెండు ఉంటాయని వారు అన్నారు, తయారీ చేసిన మిత్ర ఫౌండేషన్ చైర్మన్ రామచంద్రయ్యాను కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన అగ్రికల్చరల్ సైంటిస్టులు వారితో కలిసి ప్రస్తావించినప్పుడు రైతులకు తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి వచ్చే విధంగా పంటలు వేయ రైతులకు అవగాహన కల్పించాలని వారు కోరగా, ఆర్గానిక్ ఉత్పత్తుల పై కృషి రైతులకు అవగాహన కల్పిస్తామని , ఎలినినో ప్రభావము కలిగి ఉన్న నేపద్యం లో సాగు కు ఉపయోగ పడే అవకాశం ఉన్న ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించ తమ నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి 5 గురు రైతుల చొప్పున సుమారు వెయ్యి మంది కీ శిక్షణ శిబిరం ఏర్పాటు కు తమ సాయం తప్పకుండా అందిస్తామని రాజ గోపాల్ రెడ్డి వివరించారు, ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ సైంటిస్టులు రూపినేని కాంత వి , పురుషోతం, సుధాకర్, ఫౌండర్ వెంకట్రామ్ రెడ్డి , మన్నే నర్సి రెడ్డి, డాక్టర్ అంజి రెడ్డి కడారు, నోముల మాధవ రెడ్డి, కంపెనీ డైరెక్టర్ ,సాయి, శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# ఎమ్మిగనూరు సమగ్ర పట్టణాభివృద్ధికి సరికొత్త మైలురాయి

### - ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ -భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు, జులై 29 కే యం డి యూసుఫ్ వన్ నేషన్ :** ఎమ్మిగనూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి దిశానిర్దేశం చేసే ప్రతిష్ఠాత్మక ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ నిర్మాణానికి బనవాసి సమీపంలో బుధవారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖ్కుఅమర్ , కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖఖణూ) చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తో కలిసి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్‌షిప్ ఎమ్మిగనూరు అభివృద్ధి చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలవనుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, ఆధునిక వసతులు



కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు తెలిపారు. టౌన్‌షిప్‌లో విశాలమైన అంతర్గత రహదారులు, నిరంతర తాగునీటి సరఫరా, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ, పచ్చదనంతో కూడిన పార్కులు, సకల మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యంత ప్రణాళికాబద్ధంగా ఈ ప్రాజెక్టును రూపుదిద్దుతున్నామని, దీని ద్వారా మెరుగైన నివాస వసతులు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి ఎమ్మిగనూరు ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖ్కుఅమర్ కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు , పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తరుణి కళానిలయం డ్యాన్స్ అకాడమీ విద్యార్థినుల నృత్య ప్రదర్శనకు ఘన ప్రశంసలు

### గురువు కె. తరుణి శిక్షణలో మెస్మరైజ్ చేసిన శిష్యులు... ప్రేక్షకులను అలరించిన అద్భుత నృత్య విన్యాసాలు



**హైదరాబాద్, జులై 29 (వన్‌నేషన్):** సాంస్కృతిక కళలకు చిరునామాగా నిలుస్తున్న తరుణి కళానిలయం డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో గురువు కె. తరుణి శిక్షణలో తీర్చిదిద్దిన విద్యార్థినులు తమ అద్భుత నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కళాత్మక అభినయం, హావభావాలు, లయబద్ధమైన అడుగులు, సంప్రదాయ నృత్య సౌందర్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించి సభలోని ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు కె. జయని, ఎస్. నేహా శ్రీ, నక్షత్ర వర్మ, టి. నందిక అందించిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి నృత్యాంశంలో వారి ప్రతిభ, సాధన, వేదికపై చూపిన ఆత్మవిశ్వాసం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. వారి ప్రదర్శన ముగిసిన అనంతరం సభ



మొత్తం చప్పట్లతో మార్మోగింది. గురువు కె. తరుణి అంకితభావం, శిష్యుల నిరంతర సాధన కలిసివచ్చి ఈ ప్రదర్శనను చిరస్మరణీయంగా నిలిపాయని అభినందించారు. తరుణి కళానిలయం డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఇలాంటి మరెన్నో కళా కార్యక్రమాలు నిర్వహిస్తూ భారతీయ సాంప్రదాయ నృత్య వైభవాన్ని భావితరాలకు చేరవేయాలని నిర్వాహకులు తెలిపారు. గురువు--శిష్యుల అద్భుత సమన్వయంతో సాగిన ఈ నృత్య ప్రదర్శన సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై చెరగని ముద్ర వేసింది.

# ఎమ్మిగనూరులో జనతా వారధి కార్యక్రమం

**ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చెయ్యటమే బిజెపి సిద్ధాంతం - ప్రజా సేవే మా లక్ష్యం..**

**నందవరం, జులై 29 (వన్ నేషన్):** భారతీయ జనతా పార్టీ – ఎమ్మిగనూరు నియోజకవర్గ అసెంబ్లి కార్యాలయంలో ఈ శుక్రవారం అనగా 31 వ తారీకున నిర్వహిస్తున్న "జనతా వారధి" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాము. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు విజ్ఞప్తి. శుక్రవారం రోజు మీ ప్రాంతాల్లో ఉన్న భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమస్యలు, ప్రజా సమస్యలు, కార్యకర్తల సమస్యలు, ఇతర ప్రజా ప్రయోజన అంశాలు. మీ మండల అధ్యక్షుల ద్వారా బీజేపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ అసెంబ్లి కార్యాలయానికి తెలియజేయగలరు. శుక్రవారం ప్రజల నుండి స్వీకరించిన సమస్యలను సమగ్రంగా సేకరించి సోమవరం కర్నూలు జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం (Representation) రూపంలో బిజెపి తరపున జనతా వారధి జిల్లా కో కన్వీనర్ గురురాజ్ దేశాయ్ గారి ఆధ్వర్యంలో బిజెపి సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల జిల్లా నాయకులు, మండల నాయకులు, సమర్పించి, సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన పరిష్కారం అయ్యేలా నిరంతరం కృషి చేయబడుతుంది. ప్రజల సమస్యలకు పరిష్కారం బీజేపీ జనతా వారధి కార్యక్రమం" "ప్రజలతో మమేకం ప్రజా సేవలో నిరం తరం కావున ఎమ్మిగనూరు నియొజకవర్గం లొని అన్ని మండలాల బిజెపి అద్యక్షులు, పదాధికారులు, వివిద మోర్చాల అద్యక్షులు, బిజెపి ముక్య నాయకులు హజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యవలసిందిగా కోరడమైనది.

# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

**(1వ పేజీ తరువాయి)**

ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. ఈ రోజు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్(ఆడిటోరియం (దేవులపల్లి రామానుజరావు కళామందిరం) వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ (SITA) డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

# స్నేహ సుగంధం

జీవితం నన్ను వదిలేసినా నీవు వదలని నీడవు,
పగిలిన కలల మధ్య నిలిచిన ధైర్యపు వేదికవు.
నాకేంటి, నా మిత్రుడున్నాడు అన్న మాటే జీవనం,
అది చాలు చీకటిలో వెలిగే చిన్న దీప కిరణం.
దూరం ఉన్నా దగ్గరగా నిలిచే నీ మౌన హస్తం,
కష్టాల కడలిలోనూ నడిపించే నమ్మక నేస్తం.
మాటలకన్నా ముందే అర్ధమయ్యే భావం,
స్వార్థం లేని స్వచ్ఛమైన దీపం,
నీ మౌన హస్తం తాకిన ప్రతి క్షణం
కష్టాల సముద్రంలో దిక్సూచి అవుతుంది.
ఈ స్నేహితుల దినమున మనసు మౌనంగా
చెబుతోంది... నీవు ఉన్నావంటేనే నా లోకం
ఇంకా బతుకుతోంది.
వెన్నెలకు చల్లదనం ఎంత సహజమో,
జీవితానికి స్నేహం అంత అవసరం.
నవ్వుల్లోనూ, నిశ్శబ్దాల్లోనూ తోడుండే మిత్రులందరికీ
స్నేహ దినోత్సవ శుభాకాంక్షలు.

**రచన: మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ**
**మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218**









శ్రీధర్ ఫోటోగ్రాఫర్

# సర్ ప్రక్రియ లో బోయపల్లి గోవర్ధన్ రెడ్డి



**హైదరాబాద్, జులై 29 (వన్‌నేషన్):** జిహెచ్ఎంసి 57 డివిజన్ నాదరులు పరిధిలోని 42వ బూత్ వద్ద సర్ కార్యక్రమంలో పాల్గొని ఓటర్ జాబితాలను పరిశీలించిన బోయపల్లి గోవర్ధన్ రెడ్డి జరిగింది. BLO, BLA లతో కలిసి ప్రజలకు ఫారం నింపే విధానం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ సహకరించి ఓటు హక్కునుకాపాడుకుందాం అని అన్నారు.

# నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన కర్నూలు ఎస్పీ



**ఆదోని, జూలై 29: డి కాసిం వన్ నేషన్ ప్రతినిధి:** మానవ వనరుల అభివృద్ధి,ఐటీ,ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్,ఐపీఎస్ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్‌తో పాటు సభా ప్రాంగణం పరిసర ప్రాంతాల్లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమం ప్రశాంతంగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అన్ని చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ఆదోని పర్యటన



**ఎమ్మిగనూరు MD యూసుఫ్ జులై 29 (వన్ నేషన్):** 29/7/2026 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర IT & విద్యాశాఖ మంత్రి వర్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి, యువకేరటం గౌ శ్రీ నారా లోకేష్ గారి ఆదోని పర్యటన సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని TDP నాయకులు, కార్యకర్తలతో సుమారు 10 వాహనాలలో ఆదోనికి బయలుదేరడానికి ఒణూ జెండా ఊపి ఒణూ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆదోనికి బయలుదేరుతున్న ఎమ్మిగనూరు చేనేత ముద్దు బిడ్డ రాష్ట్ర ఒణూ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గౌ శ్రీ డా మాచాని సోమనాథ్.

# వైభవంగా అమ్మవారికి తొలి బోనం



**సికింద్రాబాద్, జులై 29 (వన్ నేషన్):** సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి బుధవారం తొలి బోనం సమర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. ప్రతి ఏడాది మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి మల్లికార్జున్ గౌడ్, అరుణగౌడ్ ఇంటి నుంచి అమ్మవారికి తొలి బోసం సమర్పించడం. ఆనవాయితీగా వస్తుంది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ బోనంకు పూజలు చేశారు. అనంతరం డప్పుల ధరువు. భక్తుల కోలాహలం, తలపై బోనంతో జోగిని శ్యామల దేవాలయానికి వచ్చి అమ్మవారికి బోనం సమర్పించింది. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాలు మన సంస్కృతి, సాంప్రదాయాలను చాటి చెబుతాయని అన్నారు. తెలంగాణాకే పరిమితమైన బోనాల ఉత్సవాలు ఇప్పుడు విశ్వవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి దీవెనలతో విస్తారంగా వర్షాలు కురిసి ప్రజలు సుఖ శాంతులతో జీవించాలనే ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి మల్లికార్జున్ గౌడ్, అరుణగౌడ్, నాయకులు ధరం యాదవ్ , స్కైలాబ్ యా దవ్, నాగేందర్, ఆకుల హరికృష్ణ, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, యువత మార్షియల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి: డాక్టర్ సుమన్




**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 29 (వన్‌నేషన్):** మహిళల స్వీయ రక్షణకు మార్షియల్ ఆర్ట్స్ ఎంతగానో దోహదపడతాయని ప్రముఖ సినీ నటుడు డాక్టర్ సుమన్ తల్వార్ అన్నారు. కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని టైకా మార్షియల్ ఆర్ట్స్ అకాడమీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సెప్టెంబర్ 5, 6 తేదీల్లో గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరగనున్న టైకా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026 బ్రోచర్‌తో పాటు ట్రోఫీని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టైకా మార్షియల్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ పి. అశోక్ చక్రవర్తి మాట్లాడుతూ, దేశంలోని 10 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఆగస్టు 20లోగా నమోదు చేసుకోవాలని సూచించారు.సెప్టెంబర్ 5, 6 తేదీల్లో జరిగే పోటీల ముగింపు కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్ కుమార్, సినీ నటుడు డాక్టర్ సుమన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు పతకాలు అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్వేత, నవతా, మానస, అనిల్, నందిత, దినేష్, మణిరాజ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి వేడుకలు



మల్కాజిగిరి, జులై 29 (వన్‌నేషన్): వినాయక్‌నగర్ డివిజన్‌లో సంత్ శ్రీ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి వేడుకలను బుధవారం సుమంగళి హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి దీపప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వినాయక్‌నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, ఎస్‌ఐఆర్ ఇన్‌చార్జి వాసంశెట్టి శ్రీనివాస్ హాజరై సంత్ రవిదాస్ మహారాజ్ సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన బోధనలు సమాజంలో సమానత్వం, సోదరభావం, సామాజిక న్యాయానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఓం ప్రకాష్, మంగేష్, మల్లేష్ యాదవ్,ఉడతా నవీన్,నర్సింగ్ రావు, మల్లేష్, సాయి సురేష్, శ్రీదేవి, సుమలత, సోమంద్, వెంకటేష్, రెడ్డి, రమేష్,ప్రదీప్ పాల్గొన్నారు.

# బహుజన ప్రజ్ఞశాలి ఉసాకి ఘన నివాళులు

### ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు




హైదరాబాద్, జులై 29 (వన్‌నేషన్): లాల్ నీల్ సిద్ధాంతకర్త,కవి రచయిత గాయకుడు న్యాయ పోరాటాల దిక్సూచి అలుపెరగని పోరాట యోధుడు మహోన్నత వ్యక్తిత్వం గల బహుజన ప్రజ్ఞశాలి(ఉ సా) ఉమామహేశ్వరరావు సాంబశివరావు అని నేడు గుంటూరులో జరిగిన ఉసా 6వ సంస్మరణ సభ లో నాయీబ్రాహ్మణ బీసీ, బహుజన ప్రజాసంఘాల వక్తలు కొనియాడుతూ ఘన నివాళులు అర్పించారు. ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ పూలే అంబేద్కర్ పెరియార్ సిద్ధాంతాలను తూచా తప్పకుండా జీవితకాలం పాటిస్తూ సాధారణమైన జీవనశైలితో తెలుగు రాష్ట్రాలలో గొప్ప సిద్ధాంతకర్తగా నీతి నిజాయితీలతో కొనసాగిన బహుజన మేధావిని కోల్పోయామని ఆయన లేని లోటు బీద వర్గాలకు తీరని లోటని పేర్కొన్నారు.

బహుజన మహాసభ జాతీయ కార్యదర్శి జి ఆర్ భగత్ సింగ్ మాట్లాడుతూ బడుగు వర్గాలకు రాజ్యాధికారం కావాలని ఉ సా చేసిన కృషి అసాధారణమైనదని ఆయన ఆశయాలను కొనసాగించటమే మనం ఆయనకు ఇచ్చే నివాళులు అని అన్నారు. ఏ ఐ బి ఎస్ పి రాష్ట్ర కోఆర్డినేటర్ పరంజ్యోతి మాట్లాడుతూ పేదలకు రాజ్యాధికారం లో వాటా దక్కాలని ఉసా చేసిన కృషి ఎనలేనిదని ఆయన జీవితకాలం బడుగు బలహీన వర్గాల పక్షాన నికాసుగా నిలిచిన అలుపెరగని పోరాట యోధుడని అన్నారు. నాయీబ్రాహ్మణ జేఏసీ ఆధ్వర్యంలో గుంటూరు స్థానిక అరండల్ పేట నందు గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మినీ హాలులో ఉ సా 6వ సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడమైనది.

ఈ సభలో పాల్గొని ప్రసంగించిన వారిలో బహుజన డెమొక్రటిక్ సొసైటీ అధ్యక్షులు డెన్నిస్ రాయ్ బహుజన ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పాటిబండ్ల కోటేశ్వరరావు సికా సురేష్, వి సి కె పార్టీ రాష్ట్ర నాయకులు విద్యాసాగర్, ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎస్.కె ఖాజావలి సీనియర్ లాయర్ పలుకూరి ప్రసాద్,బహుజన ఐక్యవేదిక అధ్యక్షులు గుంటా ప్రభుదాసు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బత్తుల వీరాస్వామి రజకజన సేవా సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు నాయీ బ్రాహ్మణ జేఏసీ గుంటూరు జిల్లా అధ్యక్షులు కోదూరు అంకమ్మరావు భీమ్సేన సేవాదళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం నాగభూషణం ప్రజాపక్షం న్యాయపోరాట సంస్థ కార్యదర్శి ఎం ఏ ఎస్ రెహమాన్ సిహెచ్ వాసు అనేకమంది సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# మన శత్రువు అయినా సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటు నమోదు చేయించాల్సిందే: జగ్గారెడ్డి

### సంగారెడ్డి పట్టణంలో జగ్గారెడ్డి,నిర్మల ఆధ్వర్యం లో కాంగ్రెస్ బిఎల్ఏ లతో సమీక్ష సమావేశం



సంగారెడ్డి, జులై 29 (వన్‌నేషన్): మన శత్రువు అయినా సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటు నమోదు చేయించాల్సిందేనన్నారు టీపీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోవద్దని,ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ పథకాలు అందవ న్నారు.ఓట్ల కోసం, రాజకీయాల కోసం కాకుండా ప్రజలను కాపాడటానికి సర్ ప్రక్రియకు తోడ్పడాలని రాహుల్ గాంధీ అన్నారని గుర్తు చేశారు. నెల రోజుల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడుతున్నారని,సర్ పై 5 సమావేశాలు పెడితే ప్రతి ఒక్క BLA వచ్చారని అభినందించారు. చివరిగా ఆగస్ట్ 2న మరో సమావేశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉందని నెల రోజుల నుంచి AICC ఇంచార్జి మీనాక్షి, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ SIR పై జూమ్ సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఏ ఒక్క ఓటు మిస్ కావద్దని,బీజేపీ కుట్రలు ఎటు నుంచి ఎటు పోతాయోతెలియదన్నారు.ఎన్నికల సంఘం మోడీ ప్రభుత్వ నేతృత్వంలో పని చేస్తున్నదని ఆరోపించారు.బోనాల పండుగ ఉందని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.ఓటు హక్కు పోతే మళ్ళీ రాదని,మనకి ఓట్లు వేస్తారా లేదా అని ఆలోచన చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, నియోజవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్ వివిధ మండలాల పార్టీ ప్రెసిడెంట్ లు, బ్లాక్ ప్రెసిడెంట్ లు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా శిరిడి సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 29 (వన్‌నేషన్): గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిల్మ్‌నగర్ లోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్, వారి సతీమణి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. కె.పి.హెచ్.బి శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి యోగా విజ్ఞాన కేంద్రం ఆచార్యులు, పూజ్య గురువులు జగన్ గురూజీ ని వారి శిష్యబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల దేశాల్ అన్న, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు గాదె శివ, మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు. తదుపరి కేపీహెచ్‌బీ రోడ్ నెం.2లోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయాన్ని దర్శించి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం 2 కూకట్పల్లిలోని ప్రసిద్ధ శ్రీ చిత్తారమ్మ ఆలయం సన్నిధిలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయాన్ని సందర్శించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. అలాగే కేపీహెచ్‌బీ భాగ్యనగర్ కాలనీలోని శ్రీ శిరిడి సాయి మందిరాన్ని సందర్శించి గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు అందుకున్నారు.

ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ లియువనాయకుడు గాదె శివ మాట్లాడుతూ, “సాయిబాబా బోధించిన శ్రద్ధ, సహనం అనే రెండు విలువలు ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శకాలు. అన్ని మతాలు సమానమే, మానవత్వమే పరమమతమని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు శిరిడి సాయిబాబా. హిందూ, ముస్లిం, క్రైస్తవులు సహా అన్ని మతాలవారు సోదరభావంతో జీవించాలని ఆయన సందేశం నేటి సమాజానికి అత్యంత అవసరం” అని పేర్కొన్నారు.

అలాగే మాతా అన్నపూర్ణేశ్వరి యోగా విజ్ఞాన కేంద్రం అధిపతి, యోగ గురువు జగన్ గురూజీ సేవలను కొనియాడారు. ఆయన యోగా ద్వారా ఆరోగ్య అవగాహన కల్పించడం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం, సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడం, ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేయడం నిజంగా అభినందనీయమని అన్నారు. ఇలాంటి గురువులు సమాజానికి దిశానిర్దేశం చేస్తూ ఎంతో మేలు చేస్తున్నారని, ఈ గురుపౌర్ణమి రోజున అటువంటి మహనీయ గురువులను దర్శించుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం ప్రజలందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సాయిబాబా ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల దేశాల్ అన్న మిత్రమండలి సభ్యులు, సీనియర్ నాయకులు గంధం రాజు, డివిజన్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, “మానవసేవే మాధవసేవ” సంస్థకు చెందిన లక్ష్మీనారాయణ, సూరిబాబు, గోవింద్ గౌడ్, రమణ, వరుణ్, సాయినాథుని భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెదడు, వెన్నెముక శస్త్రచికిత్సల్లో ఆధునిక సాంకేతికతతో మెరుగైన ఫలితాలు




### ప్రారంభ దశలోనే వ్యాధి నిర్ధారణతో సురక్షిత చికిత్స సాధ్యం: కిమ్స్ ఆస్పత్రి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీ కృష్ణ చైతన్య కొండేటి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ ఉ మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జన్ డాక్టర్ సవిత్ర శాస్త్రి బి.వి.

హైదరాబాద్, జులై 29 (వన్‌నేషన్): మెదడు, వెన్నెముక సంబంధిత వ్యాధుల భారము రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక వైద్య సాంకేతికతతో చికిత్సలు మరింత సురక్షితంగా, సమర్థవంతంగా మారు తున్నాయని కిమ్స్ ఆస్పత్రి వైద్య నిపుణులు తెలిపారు. కిమ్స్ ఆస్పత్రి స్పైన్ సర్జరీ విభాగాధిపతి లిడాక్టర్ శ్రీ కృష్ణ చైతన్య కొండేటి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ ఉ మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జన్ లిలిడాక్టర్ సవిత్ర శాస్త్రి బి.వి.లి మీడియాతో నిర్వహించిన అవగా హన కార్యక్ర మంలో ఈ విషయాలను వెల్లడించారు. మెదడు, వెన్నెముక వ్యాధుల లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించడం అత్యంత కీలకమని వారు తెలిపారు. నిరంతర వెన్నునొప్పి, చేతులు లేదా కాళ్లలో బలహీనత, తిమ్మిరి, నడకలో అసమతుల్యత, తరచూ తలనొప్పి, మాటతీరు లేదా చూపులో మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సా విధానాల్లో మందులతో చికిత్స, మినిమల్లీ ఇన్వేసివ్ స్పైన్ సర్జరీలు, ఆధునిక మెదడు శస్త్రచికిత్సలు వంటి పలు ఎంపికలు ఉన్నాయని తెలిపారు. ప్రతి రోగి ఆరోగ్య పరిస్థితి, వ్యాధి తీవ్రత, ఇతర వైద్య అంశాలను పరిగణనలోకి తీసుకుని చికిత్స నిర్ణయిస్తామని వివరించారు. సాంప్రదాయ ఓపెన్ సర్జరీల స్థానంలో మినిమల్లీ ఇన్వేసివ్ శస్త్రచికిత్సలు వేగంగా విస్తరిస్తున్నాయని, వీటి ద్వారా కణజాల నష్టం, రక్తస్రావం తగ్గడంతో పాటు ఆస్పత్రిలో ఉండే రోజులు తగ్గి రోగులు త్వరగా కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. అత్యాధునిక ఇమేజింగ్, నావిగేషన్ టెక్నాలజీల వినియోగంతో శస్త్రచికిత్సల ఖచ్చితత్వం, భద్రత మరింత పెరిగిందని చెప్పారు. మెదడు శస్త్రచికిత్సల్లో నావిగేషన్ గైడెడ్, ఎండోస్కోపిక్ పద్ధతుల వల్ల మెదడులోని అత్యంత సున్నితమైన భాగాలకు హాని కలగకుండా అధిక ఖచ్చితత్వంతో శస్త్రచికిత్సలు నిర్వహించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. దీంతో రోగుల కోలుకునే సమయం తగ్గడమే కాకుండా చికిత్స ఫలితాలు కూడా మెరుగుపడుతున్నాయని వెల్లడించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జరిగిన చర్చలో రోగుల అవగాహన, భద్రత, సరైన వైద్య నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యులు సూచించారు. ప్రతి మెదడు లేదా వెన్నెముక సమస్యకు శస్త్రచికిత్స అవసరం ఉండదని, అనుభవజ్ఞులైన వైద్యుల సమగ్ర పరీక్ష అనంతరమే చికిత్సను నిర్ణయించుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల్లో మెదడు, వెన్నెముక ఆరోగ్యంపై అవగాహన పెంచడం, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# హైడ్రాపై రాజకీయాలు తగదు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్

**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 29 (వన్‌నేషన్):** హైడ్రాధికారి రంగనాథ్ ని కమిషనర్ పదవి నుండి తొలగించాలని రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును నాణెం కు ఒకవైపు చూసి దాన్నే ఎత్తిచూపడం వల్ల గత ప్రభుత్వంలో జరిగిన కబ్జాలు ఎటుపోవని కాబట్టి హైకోర్ట్ తీర్పును రాజకీయం చేయవద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పత్రిక ప్రకటనను విడుదల చెయ్యడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులు కుంటలు ప్రభుత్వ భూములు రక్షణ కొరకు ఏర్పడ్డ హైడ్రా కొద్ది రోజులలోనే అనేక మంచి మరియు ప్రజలకు నష్టం కలిగించే చర్యలు కూడా తీసుకున్నప్పటికీ వీటివల్ల ఎక్కువగా నష్టపోయింది కబ్జాదారులు మాత్రమేనని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏ నియోజకవర్గంలో చూసిన కుంటలు చెరువులు ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి ఏదో మధ్యతరగతి ప్రజలను మోసం చేశారని ఆ విషయాన్ని హైడ్రా వచ్చాక అనేక కూల్చివేతల వల్ల కబ్జాదారులకు నష్టం వాటిల్లడం వల్లనే కోర్టులకు పోయి అబద్ధపు సమాచారాన్ని ఇచ్చి వారి కబ్జాలను కాపాడుకుంటున్నారని అంతేకానీ పేద ప్రజలు హైడ్రాకి వ్యతిరేకంగా కోర్టుకు పోయిన సందర్భాలు చాలా తక్కువ అని కాబట్టి హైడ్రా లేక హైడ్రాధికారి రంగనాథ్ చర్యలు కబ్జాదారులకు నష్టమని అన్నారు. సిపిఐగా కూడా హైడ్రా పై భిన్నభిప్రాయాలు ఉన్నప్పటికీ చెరువులు కుంటలు అభివృద్ధి విషయంలో



హైడ్రాకు మద్దతిస్తూనే, పరికి చెరువు లో జరిగిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో హైడ్రా రంగనాథ్ గారు విఫలమయ్యారని ఇటువంటి విషయంలో హైడ్రాను తప్పుపట్టుతున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో పక్షపాత,సొంత రాజకీయ నాయకుల అభిప్రాయాలను పరిగనణలోకి తీసుకోని హైడ్రా ను సొంత సంస్థ లాగా ఉపయోగించుకోవడం వల్లే నేడు హైకోర్టు ఇచ్చిన తీర్పుకు కారణమని కావున రేవంత్ రెడ్డి గారు నిష్పాక్షపాతంగా వ్యవహరించి గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాక్రాంతమైన భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.

# మునిపంపుల యూనియన్ బ్యాంకులో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి

### గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం



**యాదాద్రి జిల్లా : రామన్నపేట జులై 29 (వన్ నేషన్):** మునిపంపుల గ్రామపంచాయతీ పరిధిలోని యూనియన్ బ్యాంకు బ్రాంచ్‌లో వినియోగదారుల అవసరాల దృష్ట్యా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి బ్రాంచ్ మేనేజర్ శివకుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ, మునిపంపుల యూనియన్ బ్యాంకుకు ప్రతిరోజూ గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది వినియోగదారులు వస్తుంటారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులతో వచ్చే ఖాతాదారులు మరుగుదొడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బ్యాంకు వంటి ప్రజాసేవా సంస్థలో కనీస మౌలిక సదుపాయాలైన పబ్లిక్ టాయిలెట్స్ ఉండటం అత్యంత అవసరమని, వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకు యాజమాన్యం తక్షణమే స్పందించి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన బ్రాంచ్ మేనేజర్ శివకుమార్ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో,గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు, ఉప సర్పంచ్ తాళ్ళ క్రాంతి కుమార్, పాలకవర్గం సభ్యులు యాదాసు లక్ష్మణ్ కుమార్,మేకల రాములు, మేకల జలందర్, కట్ట అరుణ్ కుమార్,గ్రామ ప్రజలు, బ్యాంకు వినియోగదారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల నారాయణగూడ జోన్ ఫ్రెషర్స్ పార్టీ - 2026



### విద్యార్థుల్లో నూతన ఉత్సాహం నింపిన వేడుకలు... ముఖ్య అతిథుల ప్రశంసలు అందుకున్న నిర్వాహకుడు డీన్ శివకుమార్

**హైదరాబాద్, జులై 29 (వన్‌నేషన్):** శ్రీ చైతన్య విద్యాసంస్థల నారాయణగూడ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ -- 2026 వేడుకలు ఆర్టీసీ కళాభవన్‌లో అత్యంత వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. నూతన విద్యార్థులకు ఘన స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి కళాశాల జీవితానికి చిరస్మరణీయమైన ఆరంభంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఐపీఎస్) లివైభవ్ గైక్వాడ్, ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజారావు, శ్రీ చైతన్య విద్యాసంస్థల నేషనల్ నీట్ కోఆర్డినేటర్ & ఎగ్జిక్యూటివ్ డీన్‌వి. కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక సందేశాలు అందించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, కృషి, అంకితభావంతో ముందుకు సాగాలని, విద్యతో పాటు మంచి వ్యక్తిత్వం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని ముఖ్య అతిథులు సూచించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి తన కుటుంబానికి, సమాజానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ వేడుకలను శ్రీ చైతన్య విద్యాసంస్థల నిర్వాహకుడు దీన్ శివకుమార్ అత్యంత ప్రణాళికాబద్ధంగా, క్రమశిక్షణతో నిర్వహించిన తీరు అందరి ప్రశంసలను అందుకుంది. కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని సమర్థవంతంగా సమన్వయం చేసి విద్యార్థులకు మరపురాని అనుభూతిని కలిగించినందుకు ముఖ్య



అతిథులు ప్రత్యేకంగా అభినందించారు.

కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రిన్సిపాల్స్ డా. ఎస్. రవీందర్ రెడ్డి, కృష్ణ మాధవరావు, మూర్తి, జే. రవి, ప్రవీణ్ కుమార్, శరత్ బాబు, అన్నపూర్ణ రెడ్డి, వర్ధిని, సరస్వతిలి విశేష కృషి చేశారు. వారి అంకితభావం, సమన్వయం, నిరంతర పర్యవేక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించాయి.

అలాగే అన్ని క్యాంపస్‌ల ఇన్‌చార్జ్ సైదులుఅందించిన సహకారం కార్యక్రమ నిర్వహణను మరింత విజయవంతం చేసింది. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, నిర్వాహక బృందం సమిష్టి కృషితో ఈ వేడుకలు విజయవంతంగా పూర్తయ్యాయి.

విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, సంగీత విభావరి, వినోదాత్మక అంశాలు సభకు వచ్చిన ప్రతి ఒక్కరిని అలరించాయి. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, విద్యార్థులు ఆనందంగా పాల్గొని ఈ వేడుకలను ఆస్వాదించారు.

కార్యక్రమం ముగింపులో ముఖ్య అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు దీన్ శివకుమార్‌తో పాటు కార్యక్రమ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతూ, స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తూ నిర్వహించిన ఈ ఫ్రెషర్స్ పార్టీ శ్రీ చైతన్య విద్యాసంస్థల నారాయణగూడ జోన్ చరిత్రలో చిరస్మరణీయమైన వేడుకగా నిలిచింది.

# బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా డాక్టర్ భాస్కరరావు కానతాల నియామకం



**హైదరాబాద్ /జులై 29 /వన్ నేషన్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా డాక్టర్ కానతాల భాస్కర రావు నియమితులయ్యా రు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివా స్ రెడ్డి ఆయన నియామక పత్రాన్ని అధికారికంగా




అందజేశారు. రంగారెడ్డి అర్బన్ జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా, డాక్టర్ భాస్కరరావు తన బాధ్యతలను సమర్థవంతం గా నిర్వహిస్తారని పార్టీ అధిష్టానం విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ కానతాల భాస్కర రావు మాట్లాడుతూ... "పార్టీ అధిష్టానం మరియు జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివా స్ రెడ్డి నాపై ఉంచిన నమ్మ కానికి కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. పార్టీకి సేవ చేసే అవకాశం రావడం నా బాధ్యతగా భావిస్తున్నాను. రంగారెడ్డి అర్బన్ జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయ దానికి, కేంద్ర ప్రభుత్వ పథ కాలను, పార్టీ సిద్ధాంతాలను ప్రతి గడపకూ తీసుకెళ్లేందు కు నిరంతరం కృషి చేస్తాను. నాకు అప్పగించిన ఈ ఎగ్జి క్యూటివ్ మెంబర్ బాధ్యత ను చిత్తశుద్ధితో, పార్టీ కార్య కర్తలతో సమన్వయం చేసు కుంటూ సమర్థవంతంగా నిర్వర్తిస్తాను" అని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజు ల్లో పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్ర మాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు కార్యకర్తలను ఉత్సాహ పరుస్తూ ముందుకు సాగు తానని ఆయన స్పష్టం చేశారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో భక్తులతో కలిసి పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్



**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 29 (వన్‌నేషన్):** బుధవారం గురుపౌర్ణమి సందర్భంగా బాలానగర్ డివిజన్ సాయి నగర్ లోని శ్రీ సాయి నాగేంద్ర ఆలయ కమిటీ సభ్యులు గడ్డం నాగరాజు కిషోర్ చైర్మన్ అంబటి సునీల్ ఆహ్వానం మేరకు కూకట్పల్లి నియోజకవర్గజనసేన పార్టీ కంటెస్ట్ ఎం.ఎల్.ఏ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ విచ్చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ ఆలయ ఏర్పాట్లు అన్నదాన కార్యక్రమం గురించి తెలుసుకొని కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గడ్డం నాగరాజు కిషోర్ ,కొల్లా శంకర్ , శేషు ఆలయ కమిటీ చైర్మన్ అంబటి సునీల్ ,జనరల్ సెక్రటరీ వి.వెంకటేశ్వర్లు ,ఆలయ కమిటీ మెంబర్స్ పి.మనోహర్ రెడ్డి,మధు బాబు, రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.